శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,జూన్10:కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి వారిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి కృపాకటాక్షంతో ప్రజలందరూ సుఖ, సంతోషాలలో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్‌శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్‌ఆర్) అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు సోమవారం కేఎస్ఆర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను వివరించడంతోపాటు పరిష్కరించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పం దించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులుగా విశిష్ట సేవలందించి, ఇటీవలె పదవీ విరమణ చేసిన తెలుగు శాఖ ఆచార్యులు దార్ల వెంకటేశ్వరరావును సోమవారం వర్సిటీ బహుజన స్టూడెంట్ ఫ్రంట్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయనను ఘనంగా సత్కరించారు. బహుజన స్టూడెంట్ ఫ్రంట్ విద్యార్థులు పాల్గొన్నారు. *– కొండాపూర్, జూన్ 10*

చెరువుల పరిరక్షణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే కేపీ వివేకానంద

తుర్కచెరువు అలుగు వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కమిషనర్ రామకృష్ణారావు తదితరులు

దుండిగల్, జూన్ 10: చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం ఆయన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ కుంట చెరువు, తుర్కచెరువులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం బండారి లే అవుట్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మనిషి ప్రకృతితో మమేకమై జీవించినప్పుడే మనుగడ సాధ్యమని, భూమిలో నీటి నిల్వలు పడిపోకుండా ఉండాలంటే చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ఇటు ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు, ప్రజలపై కూడా ఉందన్నారు. గతంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఅవుట్ అంటే ముంపునకు గురయ్యే ప్రాంతంగా ముద్ర పడిందని, కానీ గత పదేళ్ల కాలంలో ఎంతో ప్రణాళికాబద్ధంగా పని చేస్తూ వరద ముంపును తొలగించడంతో నేడు ఇక్కడి ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే ప్రజా ప్రతినిధులుగా తాము సంతోషంగా ఉంటామన్నారు. ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తుర్క చెరువు, జంగారి కుంట, శ్రీరామకుంట, ఎల్లంబాయి కుంటలకు సరిహద్దులను నిర్ణయించి చెరువు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో చెరువులను ఆహ్లాదభరితంగా తయారు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాచుపల్లి తహసీల్దార్ పూల్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణ రావు, డీఈలు దాసయ్య, శ్రీనివాస్, ఏఈఈ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, ప్రణయ ధనరాజ్ యాదవ్, కో–ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్‌రెడ్డి, బండారి లేఅవుట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సినీనటుడు బాలకృష్ణ జన్మదినం

కేక్‌కట్ చేస్తున్న బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు

బాలానగర్, జూన్ 10: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ జన్మదినోత్సవం కేపీహెచ్‌బీలో ఘనంగా జరిగింది. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ రమ్యగ్రౌండ్ వద్ద బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి పటాకులు కాల్చి పుట్టినరోజును నిర్వహించారు. అనంతరం ధర్మారెడ్డికాలనీ ఫేజ్1లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అన్న దానం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అట్లూరి దీపక్, చలసాని హేమంత్, గోపికృష్ణ, గూడూరి గోగినేని గోపినాథ్, తుమ్మల మహేశ్, నెక్కంటి సాయికిరణ్, అచంట రామారావు, మేడసాని చరణ్‌కౌశిక్, యడ్లపల్లి సుమన్, భరత్, బోయపాటి హరికృష్ణ, కడియాల నవీన్, వల్లేటి చైతన్య, ప్రేమ్ హర్ష, వేణు చౌదరి, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. విద్యుత్ వృథా

నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో నిరంతరం వెలుగుతున్న లైట్లు, తిరుగుతున్న ఫ్యాన్లు, ఏసీలు

మేయర్ కార్యాలయంలో తిరుగుతున్న ఫ్యాన్లు, పని చేస్తున్న ఏసీలు

దుండిగల్,జూన్10 : ఓ వైపు రాష్ట్ర ప్రజలు విద్యుత్ కోతలతో అల్లాడుతుంటే, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విలువైన విద్యుత్ వృథా అవుతున్నది. ఫలితంగా మున్సిపాలిటీ ఖజానాపై అధికంగా విద్యుత్ బిల్లుల భారం పడుతున్నది. వివరాల్లోకి వెలితే.. ప్రగతినగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో నిరంతరం విద్యుత్‌లైట్లు వెలుగుతుండటమే కాకుండా గదిలో ఎవరు ఉన్నా?లేకపోయినా ఫ్యాన్లు తిరుగడంతోపాటు ఏసీలు కూడా నడుస్తూనే ఉంటాయి. విచిత్రం ఏమిటంటే గత నెల రోజుల కిందట మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి విదేశాలకు(అమెరికా) వెళ్లారు. అప్పటి నుంచి మేయర్ కార్యాలయానికి సందర్శకులు గాని, అధికారులు గాని వచ్చిన దాఖలాలు లేవు. కాని ప్రతినిత్యం కార్యాలయంలోని రెండు ఫ్యాన్లు, రెండు ఏసీలు పని చేస్తూనే ఉంటాయి. అదే సమయంలో విద్యుత్ లైట్లు సైతం వెలుగుతూనే ఉంటున్నాయి. ఇక్కడ విద్యుత్‌ను ఆదా చేద్దామనేది అటు అధికారులకు, ఇటు సిబ్బందికి లేకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులు–నివారణ చర్యలపై కరపత్రం ఆవిష్కరణ

వాధులు–నివారణపై అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ రాజు తదితరులు

కొండాపూర్, జూన్ 10:సీజనల్ వ్యాధులు – నివారణ చర్యలపై ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని సోమవారం కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా దవాఖానలో జిల్లా వైద్య సేవల సమన్వయకర్త సివిల్ సర్జన్ డాక్టర్ రాజు యాదవ్ దవాఖానలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వాతావరణంలో తేమ అధికంగా ఉండటంతో బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్‌లు, దోమలు వృద్ధి చెందుతాయన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మారబోయిన సదానంద యాదవ్, వాణి సాంబ శివరావు, ధర్మసాగర్, బాలన్న, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నెం కోటిరెడ్డికి ఎక్సలెన్స్ అవార్డు

అల్లాపూర్, జూన్ 10 : పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని లయన్ అన్నెం కోటిరెడ్డి అన్నారు. సోమవారం జరిగిన లయన్స్ క్లబ్ హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ కమిటీ సమావేశంలో వేమూరి లక్ష్మి 320డి–గవర్నర్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, నగేశ్ అవర్‌నాథ్ రావు, విజయలక్ష్మి బాలేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వేమూరి లక్ష్మి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న కోటిరెడ్డి

వాంబే కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ సోమవారం పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ, రహదారుల సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్‌కు విన్నవించారు. కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ.. దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులతో పాటు అవసరమైన చోట నూతన లైన్ల నిర్మాణం, ప్రధాన లైన్‌కు అనుసంధానంతో శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. తాగునీటి వసతిని మరింతగా పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీ అభివృద్ధికి పూర్తి తోడ్పాటును అందిస్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఏఈ శ్రావణి, ఝాన్సీ, రవి కుమార్, నాగేశ్వర్, నర్సింహులు, శివ, సుదర్శన్, వెంకటరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు. *– మియాపూర్, జూన్ 10*

మౌలిక వసతుల కల్పనకు సహకరించండి

గచ్చిబౌలి డివిజన్‌లోని పలు కాలనీల్లో సమస్యలను పరిష్కరించి మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి జడ్సీ స్నేహ శబరీష్‌ను కోరారు. సోమవారం 'ప్రజావాణి' సందర్భంగా జడ్సీకి మౌలిక వసతుల కల్పనపై జడ్సీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ.. గోపన్‌పల్లి గ్రామం, రాజీవ్‌నగర్ కాలనీ, కేశవనగర్, రాయదుర్గం, నల్లగండ్ల హుడాకాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కాలనీలను అభివృద్ధి పథంలో నడిపించే ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు , తగు నిధులను మంజూరు చేయాలని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కోరారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. *– మియాపూర్, జూన్ 10*

అలరించిన కూచిపూడి నృత్యాలు

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, జూన్ 10:మాదాపూర్‌లోని శిల్పారామంలో సోమవారం ప్రముఖ కూచిపూడి నృత్యాలయం నృత్యంగన మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, కూచిపూడి నాట్య గురువులు పద్మజ రెడ్డి గడ్డం, భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ అల్క మనోజ్ ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. నృత్యంగన నాట్యాలయ గురువులు అనుహ్య నాయుడు మల్లెపూడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆమె శిష్య బృందం మూషిక వాహన, వెదలేర వయ్యారాలు, గణనాయక, బ్రహ్మమురారి, స్వాగతం కృష్ణ, తిరుతిరు జవరాల, దుర్గస్తుతి అంశాలను కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించిన తీరు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. అనంతరం గురువులు శిష్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.



ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మాదాపూర్‌లోని సాయినగర్ వద్ద నివాళులర్పించిన హైటెక్ సిటీ వెండర్స్ అసోసియేషన్ ప్రతినిధులు *– మాదాపూర్, జూన్ 10*

నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంప్ రన్నరప్‌గా..

హైదరాబాద్, నమస్తే తెలంగాణ, ఆట ప్రతినిధి జూన్ 10 : నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంపియన్‌షిప్ రన్నరప్ టైటిల్‌ను హైదరాబాద్ సూపర్ కింగ్స్‌గా హాస్పిటల్స్ జట్టు నిలిచింది. ముంబై క్రికెట్ స్పార్టాన్స్ హాస్పిటల్స్ జట్టు టైటిల్‌ను దక్కించుకున్నది. సోమవారం రాజేంద్రనగర్‌లోని విజయ్ ఆనంద్ క్రికెట్ మైదానంలో మైటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నంద పాండే ఆధ్వర్యంలో జరిగిన ఫైనల్స్‌లో ముంబై హాస్పిటల్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో హైదరాబాద్ హాస్పిటల్స్ జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ హాస్పిటల్స్ జట్టు 143 పరుగులు చేసింది. ముంబై హాస్పిటల్స్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. విజేతలకు నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంపియన్‌షిప్‌ను ఫారెస్ట్ నేషన్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శరత్ నలమోతు, మైటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నంద పాండే, కోడైరెక్టర్ నిఖిల్ సంపత్, ఇంతియాజ్ బేగ్ తదితరులు ట్రోఫీని అందజేశారు.

ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అథ్లెటిక్స్ చాంప్‌కు శ్రీకారం

ఓఫిజికల్ ఎడ్యుకేషన్–2024 ఎఫిషియెన్సీ స్కిల్ రన్‌ను ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్, ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్–2024 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్ ప్రారంభించారు. పురుషుల విభాగం 100, 800 మీటర్ల పరుగులతోపాటు షాట్‌పుట్, లాంగ్ జంప్ నిర్వహించారు. అనంతరం నైపుణ్య పరీక్షలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జే.ప్రభాకర్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి మనోవర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతినగర్ చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యం

బాలానగర్, జూన్ 10:ప్రగతినగర్ చెరువులో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కేపీహెచ్‌బీకాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం...ప్రగతినగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చెరువులో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని పరిశీలించగా.. అతడికి గల ఆనవాళ్లు ఏమి లభించలేదు. మృతుడి వయస్సు 25 నుంచి 30 ఏండ్లు ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అతను ఎక్కడ నివాసం ఉంటాడు, ఏం పని చేస్తాడు, ఆత్మహత్య చేసుకున్నాడా? హత్య చేసి చెరువులో పడేశారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

విద్యార్థులకు కళ్లజోడ్లు అందిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జూన్ 10: విద్యార్థులను ఆదుకునేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సాయాన్ని అందిస్తుండటం అభినందనీయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బధిర విద్యార్థులు దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని పిలుపునిచ్చారు. వివేకానందనగర్ డివిజన్ వివేకానందనగర్ బాలవికాస పాఠశాలలో చెవిటి, మూగ విద్యార్థులకు సహస్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంటి అద్దాలను ఉచితంగా ఎమ్మెల్యే గాంధీ చేతులమీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బధిర విద్యార్థులను ప్రేమ ఆప్యాయతతో చూడాలని, వారి విద్యాభివృద్ధికి తగు తోడ్పాటునందించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు సైతం తమ వంతుగా సమాజానికి చేయూతను అందిస్తుండటం అభినందనీయమని, మిగిలిన వారు వీటిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సహస్ర సంస్థ ప్రతినిధులను ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. పాఠశాల విద్యార్థులకు తన పూర్తి తోడ్పాటును అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, జిల్లా గణేశ్,ఆంజనేయులు,బాబుమోహన్, మల్లేశ్, స్వామి, లక్పతి, శ్రావణిరెడ్డి పాల్గొన్నారు.

– మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్‌లోఉని శ్రీసాయి గణేశ్ దేవాలయ పునర్నిర్మాణ పనుల నిమిత్తం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన వంతుగా రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానన్నారు. దేవాలయ పునర్నిర్మాణంలో తనను భాగస్వామ్యం చేయడం సంతోషదాయకమన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, భార్గవ గౌడ్, రాంచందర్ మూర్తి, ఏడుకొండలు, హరి తదితరులు పాల్గొన్నారు.

పథకాలు ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

బక్కయ్య కుటుంబసభ్యులకు ఎల్‌వోసీని అందజేస్తున్న బండి రమేశ్ తదితరులు

బాలానగర్, జూన్ 10: నిరు పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా కృషి చేస్తుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. సోమవారం ఫతేనగర్ డివిజన్ రైల్వేట్రాక్ సమీపంలోని గుడిసెలలో నివాసముండే సంగెపు బక్కయ్య లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతున్నాడని ఆయన కుమారుడు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకు వచ్చాడు. కాగా ఈ విషయాన్ని నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేశ్ వద్దకు తీసుకెళ్లి ఆయన ద్వారా బక్కయ్య వైద్య ఖర్చులకు గాను నిమ్స్ దవాఖాన వైద్యుల నుంచి ఎస్టిమేషన్ తెప్పించారు. దాని ఆధారంగా సీఎం సహాయనిధి నుంచి రూ.లక్షా 75వేలు మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మున్సిఫల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శ్రీకాంత్, లలిత పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా జడ్జ్ వారి కోర్టు, విజయవాడ

I.A.No. 07 of 2024
IN
O.S.No. 554 of 2014

తుర్లపాటి స్వర్ణలత .... పిటిషనర్/వాది

VS

ఎల్లా జోసుల్య సుశీల (డెడ్) మరియు ఇతరులు
... రెస్పాండెంట్/ప్రతివాదులు

7వ ప్రతివాది–అడ్రెస్:
తుర్లపాటి శ్యామ్ ప్రసాద్, తండ్రి లేటు రవికుమార్, హిందూ, వయస్సు: 25 సం.లు, 2వ ఫ్లోర్, శ్రీ శివ జ్యూస్ మరియు కూల్ డ్రింక్స్ షాపు, సాయి భాస్కర్ పెర్ల్ రోడ్డు, A.S.R. బృందావన్ కాలనీ, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.
పై దావాలో 7వ ప్రతివాది అయిన తుర్లపాటి శ్యామ్ ప్రసాద్ హాజరు నిమిత్తము ది. 20.06.2024న ఉదయం గం. 10.30ని కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. సదరు 7వ ప్రతివాది తుర్లపాటి శ్యామ్ ప్రసాద్ స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరుకాకున్నా మీ పరోక్షములో పై పిటిషన్‌ను తీర్మానం చేయబడును. **వాయిదా 20.06.2024 ఉదయం గం. 10.30ని.లకు.**
(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

కె.వి. భాను మూర్తి, న్యాయవాది
రామవరప్పాడు, విజయవాడ–521108,
మొబైల్ నం. 9866001022.

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు

ఎన్నికల కోడ్ ముగియడంతో పునః ప్రారంభమైన 'ప్రజావాణి'



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో పలు సమస్యలపై ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ నర్సింహ

దుండిగల్, జూన్10: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మున్సిపాలిటీలు, మండల రెవెన్యూ కార్యాలయాల్లో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం పునఃప్రారంభమైంది. గడిచిన ఆరు నెలలుగా ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో నిలిచిన ప్రజావాణి నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీల్లో పునఃప్రారంభమైంది.దుండిగల్ గండి మైసమ్మ మండలం, దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణరావు, రెవెన్యూ అధికారులు కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించి, మధ్యాహ్నం 1 గంటల వరకు సంయుక్తంగా నిర్వహించారు. ప్రతి సోమవారం ఇదే కార్యాలయ ఆవరణలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, మున్సిపల్ పరిధిలోని పౌరులు వారి వారి సమస్యలపై ఈ 'ప్రజావాణి'లో దరఖాస్తులు సమర్పించి పరిష్కరించుకోగలరని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ నర్సింహులు, జూనియర్ అసిస్టెంట్ గాయత్రి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెం చాలి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని నిజాంపేట్ పురపాలక సంస్థ ఎంప్లాయీస్ అసోసియేషన్ కోరింది. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ప్రజావాణిలో అసోసియేషన్ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 537 మంది ఔట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడో ఇచ్చిన జీవోల ప్రకారం జీతాలు చెల్లించకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా చెల్లించాలని కోరారు. కాగా, సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి.

జగద్గిరిగుట్ట కొండ ఆక్రమణలపై ఫిర్యాదు

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నిజాంపేట్ పురపాలక సంస్థ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు

జగద్గిరిగుట్ట, జూన్10 : దేవుడు, కులసంఘాల పేరుతో జగద్గిరిగుట్టలో జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని బీజేపీ నేత పున్నారెడ్డి కోరారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో అధికారులకు ఫిర్యాదు చేశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని వెంకటేశ్వరాలయానికి చెందిన 17ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందన్నారు. కొందరు దేవుడిపేరుతో ఆక్రమిస్తుండగా.. మరికొందరు కుల సంఘాల నేతలు అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారు. ఇటీవల అరుణ్‌ఝా అనే వ్యక్తి ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తున్నాడని తెలిపారు. మార్కండేయ ఆలయం, దుర్గామాత గుడి ప్రాంతాల్లో ఆక్రమణలున్నాయి. రాజీవ్ అనాథాశ్రమం పేరుతో ఉన్న 200 గజాల స్థలాన్ని ప్లాట్లు చేసి అమ్ముకున్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. జిల్లా అధికారులు పరిశీలన చేపట్టి జగద్గిరిగుట్ట కొండపై ఉన్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కుత్బుల్లాపూర్‌లో...

కుత్బుల్లాపూర్, జూన్10 : కుత్బుల్లాపూర్–గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజలు పలు సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు చేశారు.కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ నర్సింహ, గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో డీసీ మల్లారెడ్డి నేతృత్వంలో ఆయా విభాగాల అధికారులు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు ప్రజలు పాల్గొన్నారు.

'ప్రజావాణి'లో 25 విన్నపాలు

బాలానగర్, జూన్10: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి'లో పలు విన్నపాలు వచ్చినట్లు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ తెలిపారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో మొత్తం 25 విన్నపాలు వచ్చినట్లు పేర్కొన్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో 9, ఎలక్ట్రికల్ విభాగంలో 3, ఇంజినీరింగ్ విభాగంలో 5, పార్కుల విభాగంలో 5, హెల్త్ విభాగంలో అండ్ శానిటేషన్ విభాగంలో 1, ఎంటమాలజీ విభాగంలో 2 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

PAPER CITATION
BEFORE THE HON'BLE PRI. CIVIL JUDGE AT RAICHUR
Ex. Petition No. 8/2024
GANGADHAR V/s PARVATANENI SITA RAMA NAGAMALLESWARA RAO

To,
PARVATANENI SITA RAMA NAGAMALLESWARA RAO, S/o. Parvataneni Subba Rao, Age:57 Years, Occ:Agriculture, R/o. H.No. 4-45, VRS VJR School, Bachupally, K.V. Rangareddy (AP),
[Aadhar No. 4646 5752 3345].

Whereas, the above named Decree Holder has filed a Execution Petition & such other consequential reliefs with respect to the Suit Schedule Property herein below mentioned.

You are hereby warned to appear in this Court in person or by a Pleader duly instructed on the day of **25-07-2024 at 11'o Clock**, in the forenoon, to show cause against the said suit, failing wherein the said suit will be heard and determined Ex-Parte in your absence.

SUIT SCHEDULE OF PROPERTY

1. Open Plot No. 20, Panchayat No. 510/512/2/20, measuring 9x12=108 Sq. meter situated at NA Land bearing Sy. No.510/*/*& 512/*/2 of Singanodi Village, Tq: Raichur the said layout known as "GANDHI NAGAR" bounded by: East: 9 meter Road, West: Plot No. 25, North: Plot No. 21, South:Plot No. 19.
2. Open Plot No. 21, Panchayat No. 510/512/2/21, measuring 9x12=108 Sq. meter situated at NA Land bearing Sy. No. 510/*/* & 512/*/2, of Singanodi Village, Tq: Raichur the said layout known as "GANDHI NAGAR" bounded by: East: 9 meter Road, West: Plot No. 24, North:Plot No. 22, South: Plot No. 20

Given under my hand and seal of the Court on this 10th day of June, 2024.

By Order of the Court
Sd/- **Chief Ministerial Officer,**
Prl. Civil Judge Court,
Civil Judge & JMFC Court, Raichur.
Sd/- Srinivas A Yadav, Advocate
Raichur.